నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం
22 ఏప్రిల్
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు




## పీవీఆర్ ఆధ్వర్యంలో వైసీపీలో చేరిక



**మాచర్ల మేజర్ న్యూస్:** ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది మాచర్ల నియోజకవర్గంలో రోజురోజుకు వలసల పర్వం ఊపందుకుంటోంది. ఈ క్రమంలో వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మాచర్ల మండలంలోని బ్రహ్మానందరెడ్డిపురం తండాకు చెందిన 10 కుటుంబాలు టిడిపి పార్టీనీ వీడి వైసీపీలోకి చేరాయి. ఆయనవారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## నేడు యరపతినేని శ్రీనివాసరావు నామినేషన్



**గురజాల, మేజర్ న్యూస్ :** గురజాల నియోజకవర్గ ఉమ్మడి కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు నామినేషన్ సోమవారం ఉదయం 10 గంటలకు దాఖలు చేయనున్నట్లు జనసేన పార్టీ గురజాల నియోజకవర్గ సమన్వయకర్త కటికం అంకారావు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టిడిపి,జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు, మద్దతుదారులు వేలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నా బిడ్డను ఆశీర్వదించండి



**రెంటచింతల మేజర్ న్యూస్ 21:** ఫ్యాన్ గుర్తుపై ఓటేసి రానున్న ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో రామకృష్ణా రెడ్డిని గెలిపించాలని మాచర్ల శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి తల్లి పిన్నెల్లి రాములమ్మ కోరారు. రెంటచింతల మండలం లోని పాలువాయి గేటు లో ఆదివారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి తిరిగి జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాల గురించి తెలియపరిచారు. ఏ ఇంటికి వెళ్లినా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలపై ప్రజలు హర్షిస్తున్నారని తెలిపారు. తాము ప్రచారానికి వెళ్లిన ప్రతి వీధిలో స్థానికుల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. పిన్నెల్లి రామకృష్ణా రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జువ్వాజి నాగమణి,సర్పంచులు చింత సుబ్బారావు, గొలమారి శ్రీనివాసరెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గొట్టం బ్రహ్మారెడ్డి, పల్నాడు జిల్లా కో ఆర్డినేటర్ మెర్తల ఉమామహేశ్వర్ రెడ్డి, ఎంపీపీ పావుల సంపూర్ణమ్మ, పెద్ద సంఖ్యలో మహిళలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా మేదరమెట్ల సౌమిత్




**పెదకూరపాడు మేజర్ న్యూస్:** పెదకూరపాడు మండలం లింగంగుంట్ల గ్రామం మసీదు రోడ్డులోని తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు ఆదివారం మేదరమెట్ల సౌమిత్ సహాయ సహకారంతో ఉచితం కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపుగ 300 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు మరియు కళ్లజోడులు అందించారు. ఈ సందర్భంగా సౌమిత్ మాట్లాడుతూ స్పష్టమైన కంటి చూపు ప్రతి మనిషికి అవసరం అని , కంటి చూపు సరిగా లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారి కోసం ఇలా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా వైద్యం అందిస్తున్న అని చెప్పారు, డాక్టర్ రహీమ్ భాషా గారికి కృతజ్ఞతలు చెప్పారు.

# కూటమి మూకుమ్మడిగా అడ్డుకున్నా గెలుపు అంబటిదే

- సంక్షేమం కొనసాగాలంటే జగనన్నే మళ్ళీ ముఖ్యమంత్రి కావాలి
- ఎంపీ అభ్యర్థి డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్.
- ఐక్యంగా పనిచేస్తున్నాం... శ్రేణులకు భరోసా ఇస్తున్నాం
- అసంతృప్తులకు, గుస గుసలకు ఇక తెర
- 24న అనిల్ కుమార్ యాదవ్ ,25 న నా నామినేషన్ కార్యక్రమాలను
- జయప్రదం చేయాలి .. పిలుపునిచ్చిన అంబటి
- పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్న పూర్వ ఎమ్మెల్యే యర్రం, గుబ్బా, చిట్టా గజ్జల, నిమ్మకాయల, శివారెడ్డి తదితరులు



**సత్తెనపల్లి రూరల్ , మేజర్ న్యూస్ :** కూటమి మూకుమ్మడిగా అడ్డుకున్నా , ఎన్ని కుట్రలు పన్నినా, సత్తెనపల్లి లో వైయస్సార్సీపి జెండానే ఎగిరేదని, అంబటి రాంబాబు అన్నదే గెలుపని నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ పి అనిల్ కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఆదివారం సత్తెనపల్లి నియోజకవర్గ కార్యాలయంలో మంత్రి అంబటి తో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ నియోజవర్గం లోని ముఖ్యనేతలు కలిసికట్టుగా ఒకే తాటిపైకి వచ్చి అంబటి రాంబాబు గెలుపు కోసం పనిచేయటానికి సిద్ధపడటం స్ఫూర్తిదాయకం అన్నారు. మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవడమే అంతిమ లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈనెల 24వ తేదీన నరసరావుపేటలో నేను నామినేషన్ వేస్తున్నానని ఈ కార్యక్రమానికి మీరు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు సత్తెనపల్లి నియోజకవర్గం అభ్యర్థి అంబటి రాంబాబు మాట్లాడుతూ అసంతృప్తులకు, గుసగుసలకు, ప్రాపగండకు తెరదించుతూ ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో నాకు టికెట్ రాదని, వేరే బయట నుంచి వస్తున్నారని, కొంతమంది పార్టీ కోసం పని చేయకుండా దూరంగా ఉంటున్నారని గ్లోబల్ ప్రచారానికి ముగింపు పలుకుతూ ఐక్యంగా ఉన్నామనే సంకేతాన్ని శ్రేణులకు ఇస్తున్నామన్నారు. బాబు గెలిచేది లేదు అసెంబ్లీకి వచ్చేది లేదన్నారు. రాళ్లు తగిలినా ముందుకు సాగుతున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని, పూలు చల్లుతుంటే వద్దనే వ్యక్తి పవన్ అని, ప్రజలకు ఎవరు అసవరమో తెల్చుకోవాలని, పవన్ పై అంబటి తనదైన శైలిలో సెటైర్లు వేశారు. జనసేన ఖాళీ అవుతుందని సత్తెనపల్లి లో ఒకరు పవన్ కోసం యాగాలు చేశారని, ఇప్పుడు జనసేనకు రాజీనామా చేశాడన్నారు . ఈనెల 24వ తేదీన నరసరావుపేటలో పార్లమెంట్ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్, 25 న సత్తెనపల్లి లో నేను నామినేషన్ ను దాఖలు చేస్తున్నామని భారీ స్థాయిలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనిల్ కుమార్ ను గెలిపించుకొని చరిత్రలో నిలిచిపోయేలా నరసరావుపేట రాజకీయ ముఖ చిత్రాన్ని మార్చాలని పిలుపునిచ్చారు. పూర్వ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వరరెడ్డి, మాట్లాడుతూ రాజకీయాలకు దూరంగా ఉండాలనుకున్నానన్నారు. అందరి ఒత్తిడి మేరకు సమిష్టిగా పనిచేసి నియోజకవర్గంలో అంబటిని గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. పర్యావరణ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బ చంద్రశేఖర్ మాట్లాడుతూ నామినేషన్ జన సమీకరణ గెలుపుకు నాంది లా ఉండాలని, ఆ స్థాయిలో తరలి రావాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. పూర్వ గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చిట్టా విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాంబాబు గెలుపు కోసం అందరం కృషి చేస్తామన్నారు. పల్నాడు జిల్లా వైద్య విభాగం కన్వీనర్ గజ్జల నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ సత్తెనపల్లి నియోజకవర్గం రాష్ట్రానికి సెంటిమెంట్ అన్నారు. ఇక్కడ అంబటి ని గెలిపించి, అక్కడ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని కొనసాగించు కునేలా కృషి చేద్దామన్నారు. పాత్రికేయుల సమావేశంలో గుంటూరు ఏఎంసి చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, నియోజకవర్గ పరిశీలకులు పడాల శివారెడ్డి, పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్సి తదితరులు ఉన్నారు.

# సత్తెన్నకు నివాళులర్పించిన మంత్రి అంబటి, ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** సత్తెనపల్లి గడ్డ ఎత్తిన వడ్డెర వంశీకుడు సత్తెన్న ను చరిత్ర గుర్తుంచుకునేలా పట్టణ నడిబొడ్డున ఆయన విగ్రహాన్ని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా ఆదివారం వడ్డెర సంఘం పట్టణ పార్టీ అధ్యక్షులు వివి ప్రసాద్ ఆధ్వర్యంలో నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్, మంత్రి అంబటిలు సత్తెన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మంత్రి అంబటి సత్తెన్న చరిత్రను , విగ్రహావిష్కరణ ప్రాముఖ్యతను అనిల్ కు వివరించారు. వడ్డెరలకు సత్తెనపల్లి లో ఆత్మగౌరవాన్ని కల్పించామన్నారు. వైయస్సార్ సిపి కి వారు అండగా ఉంటున్నారని వివరించారు. ఎంపీ

### సత్తెన్న విగ్రహావిష్కరణ వార్షికోత్సవ కార్యక్రమం. వడ్డెర సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

అభ్యర్థి అనిల్ మాట్లాడుతూ బడుగు , బలహీనవర్గాలు జగనన్నకు అండగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. చరిత్రలో ఎవ్వరు అవకాశాలు కల్పించని స్థాయిలో జగనన్న బడుగులకు రాజకీయ ప్రాధాన్యతనిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో వడ్డెర , బీసీ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు , నాయకులు వైయస్సార్సీపీ అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులున్నారు

**ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మంత్రి అంబటి, ఎంపీ అభ్యర్థి అనిల్..** మండల పరిధిలోని బృగుబండ గ్రామంలో శ్రీ సుభద్ర బలరామ సమేత జగన్నాథ స్వామి వారి ప్రతిష్ట మహోత్సవములో రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు, నియోజకవర్గ వైయస్సార్ సిపి అభ్యర్థి అంబటి రాంబాబు , నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి అనిల్ కుమార్ యాదవులు పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు, స్థానికులు అతిధులను పూర్ణకుంభంతో ఆహ్వానించారు. సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలునిర్వహించారు .స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని మొక్కుబడును తీర్చుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు అంబటి ని ,అనిల్ ను ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు అంబటి , అనిల్ లను ఘనంగా సత్కరించి సన్మానించారు. వృద్ధులు ,మహిళలు, చిన్నారులు నాయకులతో సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు.

## గ్రామీణ వైద్యుల ఆత్మీయ సమావేశం

**మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని మానుకొండ కళ్యాణమండపంలో గ్రామీణ వైద్యుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో గ్రామీణ వైద్యులు చేసే సేవలు ఎనలేనివి అని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైద్య రంగానికి పెద్దపీట వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, సీనియర్ నాయకులు మరుమాముల శ్రీనివాస శర్మ, మాజీ చైర్మన్లు బోయ రఘురామిరెడ్డి, తురక కిషోర్, కౌన్సిలర్ పోలా శ్రీనివాసరావు, డాక్టర్ గుర్రం రాజశేఖర్ రెడ్డి, సిద్దేశ్వర చారి, కటకం నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## పుట్టినరోజున సెల్ఫీతో చావు తెచ్చుకున్న యువకుడు

### సెల్ఫీ దిగుతూ కుడి కాలువలో ఇద్దరు యువకులు గల్లంతు



**మాచర్ల మేజర్ న్యూస్:** పుట్టినరోజున స్నేహితులతో సెల్ఫీ దిగుతూ సాగర్ కుడి కాలువలో గల్లంతైన ఘటన శనివారం సాయంత్రం దుర్గి మండలంలోని అడిగొప్పల సమీపంలో చోటుచేసుకుంది. అడిగొప్పల ప్రాథమిక వైద్యశాలలో ఉద్యోగం చేస్తున్న గుంటూరుకు చెందిన మస్తాన్ బి కుమారుడు సోహెల్,కుమార్తె తపస్విన్ లు గుంటూరులో చదువుతూ శనివారం సోహెల్ పుట్టినరోజు కారణంగా తల్లిదగ్గర పుట్టినరోజు వేడుకలు జరుపుకుందామని వచ్చి సోహెల్ తో పాటు తన స్నేహితులు కలిసి నలుగురు కుడికాలవ వద్దకు సెల్ఫీ దిగేందుకు వెళ్లారు.అక్కడ ఫోటో దిగుతున్న సమయంలో ముగ్గురు నీటిలోకి జారిపోవడంతో పక్కనే ఉన్న తల్లి మస్తాన్ బి కుమార్తె తపస్విన్ను రక్షించింది. సోహెల్, అతని స్నేహితుడు యూసఫ్లు నీటిలో కొట్టుకుపోయి గల్లంతయ్యారు. తన కళ్ళముందే కన్న కొడుకు పుట్టినరోజునే కాలువలో గల్లంతవడంతో తల్లి మస్తాన్బి కన్నీరు మున్నీరయింది. విషయం తెలుసుకున్న సీఐ చిన్న మల్ల య్య ఘటన ప్రదేశానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.

**ఎమ్మెల్యే పి ఆర్ కె పరామర్శ..** అదే సమయంలో మాచర్ల శాసన సభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అడిగొప్పలలో ప్రచారం చేసి వస్తుండగా విషయం తెలుసుకుని తల్లి మస్తాన్బీని పరామర్శించారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి14 అడుగులు వస్తున్న నీటిమట్టాన్ని తగ్గించాలని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కోరారు. అదేవిధంగా గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టాలని సిఐ చిన్న మల్లయ్యను ఎమ్మెల్యే కోరారు.

## భ్రమర టౌన్షిప్ జెనిత్ సిటీలో గంగ భ్రమరాంబ సమేత శ్రీ నాగమల్లేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు



**వినుకొండ పట్టణ మేజర్ న్యూస్ :** వినుకొండ మండలంలోని భ్రమరా టౌన్ షిప్ జేనిత్ సిటీలో గంగ భ్రమరాంబ సమేత శ్రీ నాగమల్లేశ్వర స్వామి, గణపతి, కాలభైరవ ,నవగ్రహ, వీరభద్ర, భద్రకాళి, వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి , అభయ ఆంజనేయ స్వామి, ధ్వజ, ఆలయ గోపర శిఖర యంత్ర, విగ్రహ ప్రతిష్ట మహొత్సవాలు శుక్రవారం నుండి గుండెపూడి నాగరాజ శేఖర శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలలో భ్రమరా టౌన్షిప్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి గళ్ళ రామచంద్ర రావు, గుంటూరు పశ్చిమ ఉమ్మడి MLA అభ్యర్థి గళ్ళ మాధవి, భ్రమరా టౌన్షిప్ డైరెక్టర్ లక్ష్మీపతి రాజు, భ్రమరా అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ సుజిని రామ్మోహన్ రావు, డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ సర్కిల్ వ్యవస్థాపకులు డాక్టర్ వెంకట లక్ష్మయ్య, అచ్యుత గురునాథం విజయ్ కుమార్, ఎస్ వి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## పిఆర్కె నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: వెంకట్రామిరెడ్డి



**మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:** మాచర్ల నియోజకవర్గం వైయస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నేడు నామినేషన్ వేస్తున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నామినేషన్ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, వైఎస్ఆర్సిపి అభిమానులు కార్యకర్తలు నాయకులు, భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి కోరారు. ఈ సందర్భంగా పిన్నెల్లి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఈ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసరావుపేట వైఎస్ఆర్సిపి పార్లమెంట్ అభ్యర్థి పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. అభిమానులు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలసి ఉదయం 8 గంటలకు శ్రీశైలం రోడ్ లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర నుంచి ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేయడం జరుగుతుందని వెంకటరామిరెడ్డి వివరించారు.

# అభివృద్ధిని చూసి ఆకర్షితులై పార్టీ లో చేరారు..

**వినుకొండ మేజర్ న్యూస్:** పట్టణంలోని 22,23 వార్డు తెలుగుదేశం పార్టీ కి చెందిన 20 కుటుంబాలు నేడు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ లోకి చేరగా, వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బొల్లా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వినుకొండ లో జరుగుతున్న అభివృద్ధి ని చూసి ఆకర్షితులై నేడు పార్టీ లో చేరిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కూటమి అభ్యర్థి అయినా జివి ఆంజనేయులు కి ఓటమి భయం ఏర్పడింది, అందుకే ప్రతి చోట తాను చేసిన అభివృద్ధి ని చెప్పుకోలేక ప్రభుత్వం పై బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజలు పూర్తి అవగాహన తో ఉన్నారు, పది సంవత్సరాలు ఎమ్మెల్యే గా జివి ఆంజనేయులు చేసింది ఎందీ లేదని, అందుకే నేడు బ్రహ్మనన్న కు బ్రహ్మ రథం పడుతున్నారని తెలిపారు. నేను చేసిన అభివృద్ధే మా గెలుపుకి ప్రధాన కారణాలు అని అన్నారు. జివి ఆంజనేయులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ప్రజలు వాటిని గమనించి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. వైయస్సార్ కాంగ్రెసు పార్టీ వారి ఓట్ల తో గెలిచి ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్న లావు కు విలువలు లేవని అన్నారు. అలాంటి విలువ లేని వ్యక్తి ఇప్పుడు నీతి వాక్యాలు వల్లిస్తున్నారని ఎద్దేవా చేశారు.



**నామినేషన్ కి అందరూ ఆహ్వానితులే..** నేడు వినుకొండ లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా మరో సారి నేను నామినేషన్ వేస్తున్న తరుణం లో నేడు ఉదయం 10 గంటలకు కారంపూడి రోడ్ లోని బ్రహ్మనాయుడు కళ్యాణ మండపం వద్ద నుండి భారీ ర్యాలీ తో నామినేషన్ దాఖలు చేయనున్నానని ఈ నామినేషన్ కి నియోజకవర్గంలోని అన్ని మండలాల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు వచ్చి తమ మద్దత్తు ను తెలియజేయాలని కోరారు.పార్టీ చేరిక కార్యక్రమంలో పట్టణ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలి :జంగా కృష్ణమూర్తి



**మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:** ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు. ఆదివారం మాచర్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ పల్నాడు లో ప్రజాస్వామ్య నియంతృత్వ పరిపాలన జరుగుతోందని అన్నారు. మాచర్ల నియోజకవర్గం లో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు చూడాలన్నారు. గత రాత్రి కారంపూడి మండలం మిరియాల గ్రామంలో టీడీపీ నేత బత్తుల శ్రీనివాస్ యాదవ్ ఏర్పాటు చేసిన ప్రచార కార్యక్రమంలో తాను పాల్గొంటే, ప్రచారానికి విశేషే స్పందన రావడంతో జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు బత్తుల శ్రీనివాస్ యాదవ్ ట్రాక్టర్ గడ్డివాము ను తగులబెట్టడం దుర్మార్గం అన్నారు. గతంలో కూడా మిరియాలలో టీడీపీ అభ్యర్థి బ్రహ్మారెడ్డి ప్రచారం నిర్వహించిన ట్రాక్టర్ ను వైసీపీ నాయకులు తగులబెట్టారన్నారు. మాచర్ల లో వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆరాచకాలతో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారన్నారు. మాచర్ల లో జరిగే ఎన్నికలపై ఎలక్షన్ కమిషన్ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విలేకరుల సమావేశంలో మున్నా రాంబాబు, నేరేళ్ల వీరస్వామి, రాజబోయిన మధు, గుండాల శ్రీనివాసరావు, నాగేశ్వరరావు జల్లల కొండలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలోకి బారీ చేరికలు



ఈపూరు మేజర్ న్యూస్:-వైసీపీ ప్రభుత్వానికి బై బై చెప్పి రాబోయే ఎలక్షన్ లో బటన్ నొక్కి జగన్ ని ఇంటికి పంపటానికి ప్రజలందరూ సిద్ధం గా వున్నారని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు అన్నారు.పింఛన్ల పెంపు,సూపర్సిక్స్ పథకాలు, కలలకు రెక్కలు వంటి కార్యక్రమాల ద్వారా అక్కచెల్లెళ్లకు కొండంత అండగా నిలుస్తామంటున్న చంద్రబాబే ముఖ్యమంత్రి కావాలని ప్రజలంతా ఇప్పటికే నిర్ణయానికి వచ్చేశారని ఆయన అన్నారు.ఈపూరు మండలం సత్యనారాయణపురం, అంగలూరు గ్రామాలకు చెందిన వైసీపీకి చెందిన 25 కుటుంబాలు తెలుగుదేశంలో చేరారు,వారిందరికీ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడుజీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు లు సూరా మోహన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సూర మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీలో తమకు ఎలాంటి న్యాయం జరగలేదని గ్రామంలో చిన్న పనులు కూడా చేయలేదని వారంతా ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం జీవి మాట్లాడుతూ ఎవరెన్ని మాటలు చెప్పినా రాష్ట్రంలో అభివృద్ధికి కేరాఫ్ అడ్రెస్ చంద్రబాబు మాత్రమే అని నమ్మి పార్టీలోకి వచ్చిన వారందరికీ సమూచితమైన స్థానం కల్పించటం జరుగుతుంది అన్నారు.గత ప్రభుత్వంలో చంద్రబాబు హయంలో వినుకొండ నియోజ కవర్గం అంతా నిర్మించిన పక్కా ఇళు ్ల,రహదార్లు,ఏర్పాటు చేసిన మౌలిక వసతులే అందుకు ఉదాహరణగా చెప్పారు.అలాంటి అభివృద్ధే మళ్లీ జరగాలంటే ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా నన్ను,ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయల్ని భారీమెజార్టీతో గెలిపించాలని ప్రజలందరీ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## పొన్నూరును మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా వరికుంట రోశయ్య



**పెదకాకాని మేజర్ న్యూస్:** జై భారత్ నేషనల్ పార్టీ పై నమ్మకం ఉంచి ఆ పార్టీ తరపున పొన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న వరికుంట రోశయ్యను గెలిపిస్తే పొన్నూరు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దామని రోశయ్య పేర్కొన్నారు జై భారత్ నేషనల్ పార్టీ బీఫారం అందుకున్న రోశయ్య విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జెడి లక్ష్మీనారాయణ సారధ్యంలో నన్ను నమ్మి పొన్నూరు నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికి ఒక అవకాశం కల్పించి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం కల్పించిన పార్టీ నాయకత్వానికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు మరి ముఖ్యంగా పొన్నూరు నియోజకవర్గంలో పొన్నూరు చేబ్రోలు పెదకాకాని మండలాలలో ఆశించిన మేరకు అభివృద్ధి జరగక ప్రజలు విసిగిపోయారన్నారు నియోజకవర్గ మొత్తంలో ఇప్పటికి కూడా స్వతంత్రం వచ్చిన దగ్గరనుంచి సరైన రోడ్లు గాని కాలువలు గాని మంచినీటి కుళాయిలు గాని త్రాగునీరు లేక ఉండటానికి ఇల్లు లేక అనేక సమస్యలతో నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు నియోజకవర్గ ముఖచిత్రం మారాలంటే ఒక సామాన్యుడిగా అన్ని బాధలు ఎరిగి కష్టాలను చూసి ప్రజల సంక్షేమం కోసం ఒక అడుగు ముందుకేసి వారి సమస్యలను తీర్చడానికి ఈరోజు జై భారత్ నేషనల్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను టార్చ్ లైట్ గుర్తుపైన మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు

## నేడు సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థిగా కన్నా లక్ష్మీనారాయణ నామినేషన్ దాఖలు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్ : జనసేన, బీజేపీ పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ సోమవారం నామినేషన్ దాఖలు చేయనున్నారని, కావున నియోజక వర్గ పరిధిలో ఉన్న వ్యాపారులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని, రఘురాం నగర్‌లో ఉన్న ప్రజావేదిక లో తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చౌట శ్రీనివాసరావు మాట్లాడుతూ... తనయొక్క సుదీర్ఘ రాజకీయ చరిత్రలో అనునిత్యం వ్యాపార వర్గాల కు అండదండలు అందించటమే కాక వ్యాపార వర్గాల కు చెందిన అనేకమంది రాజకీయ ఎదుగుదలకు తోడ్పడిన సీనియర్ రాజకీయ వేత్త కన్నా లక్ష్మీనారాయణ అని అన్నారు. కాబట్టి "కన్నా" నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమంలో అందరు పాల్గొనాలి పిలుపునిచ్చారు. నియోజక వర్గ అధ్యక్షులు నోముల వెంకటరమణ, బీజేపీ పట్టణ అధ్యక్షులు కందకట్ల శంకర్, పట్టణ తెదేపా వాణిజ్య విభాగం అధ్యక్షులు బచ్చు కొండలు, సీనియర్ నాయకులు జవ్వాజి రామమోహనరావు, పోతుగంటి రామ కోటేశ్వరావు, పోతుగంటి నరసింహారావు, శిరసాల భుజంగరావు, దేవతి శివప్రసాద్, అన్నం బాల సుబ్రహ్మణ్యం, దివ్వెల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## నేడు గుంటూరు పశ్చిమ తేదేపా అభ్యర్థిగా గల్లా మాధవి నామినేషన్ దాఖలు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం తెదేపా అభ్యర్థి మాధవి సోమవారం ఉదయం 8.00 గం.లకు నామినేషన్ దాఖలు చేస్తారు. పశ్చిమ నియోజకవర్గ ప్రజలు, టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలతో కలిసి బృందావన్ గార్డెన్స్ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద నుండి ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ గారితో కలిసి "గల్లా మాధవి" భారీ ర్యాలీగా బయలుదేరి, గుంటూరు మునిసిపల్ కార్యాలయంలో నామినేషన్ వేస్తారని పార్టీ కార్యాలయం నిర్వాహకులు ఆదివారం తెలిపారు. నామినేషన్ ర్యాలీ బృందావన్ గార్డెన్స్ వేంకటేశ్వర స్వామి గుడి వద్ద నుండి ప్రారంభమై – లక్ష్మీపురం మెయిన్ రోడ్డు – హాలీవుడ్, బాలీవుడ్ థియేటర్ కార్నర్ – లాడ్జి సెంటర్ – అరండల్ పేట బ్రిడ్జి – హిందూకాలేజీ సిగ్నల్స్ – మునిసిపల్ కార్యాలయం వరకు కొనసాగి ముగుస్తుంది..

## బీఫారం అందుకున్న బ్రహ్మారెడ్డి



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా బీఫారంను మాచర్ల నియోజకవర్గం కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ తనకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించిన చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

## తాగునీరు దారి మళ్లింపు - సంబంధిత అధికారుల నిర్లక్ష్యం



ఈపూరు మేజర్ న్యూస్ : మండలంలోని సత్యనారాయణ పురం మేజర్ కాలువ ద్వారా దిగువ ప్రాంతాలకు తాగునీటి అవసరాల కోసం విడుదల చేసిన నీటిని కొండ్రముట్ల పాలెం వద్ద కాలవకు అక్రమంగా జేసీబీతో గండి తవ్వించి నీటిని దిగువకు పోనివ్వకుండ కొండ్రముట్ల పాలెం చేపల చెరువుకు అక్రమంగా నీటిని మళ్లిస్తున్నారు. కృష్ణా ట్రిబ్యునల్ ఆదేశాలు మెరకు వేసవిలో త్రాగునీటికి ఇబ్బంది రాకుండ ఉండాలని సాగర్ కుడి కాలవ నుంచి నీటిని విడుదల చేసారు. అవి దిగువకు చెరకుండానే మధ్యలో ఇలా దారి మళ్ళించి చేపల చెరువులు నింపుకుంటున్నారు అని రైతులు, సంబంధిత అధికారులకు ఫోన్ల ద్వారా సమాచారంను చెప్పిన పట్టించుకోవడం లేదు. దీని వల్ల వేసవిలో త్రాగు నీరు లేక ప్రజలు, కుంటలకి నీరు చేరక పశువులు నీటి సమస్య ఎదురుకోవాల్సి వస్తుంది. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు త్వరగా స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోని వేసవిలో త్రాగు నీటి ఎద్దడి రాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.






# బీ - ఫారం అందుకున్న పెమ్మసాని

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- నేడు అంగరంగ వైభవంగా నామినేషన్ దాఖలు
- పెద్ద ఎత్తున తరలిరావాలని కార్యకర్తలకు పిలుపు

టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా గుంటూరు పార్లమెంటు తెదేపాఅభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ఆదివారం బి- ఫారం సోమవారం గుంటూరు పార్లమెంటు తెదేపా అభ్యర్థిగా ఆయన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందజేస్తారు. ఆయనతో పాటు గుంటూరు పార్లమెంట్ పరిధిలోని తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థులు కూడా బి ఫారాలు అందుకున్నారు.టిడిపి, మంగళగిరి అసెంబ్లీ టిడిపి అభ్యర్థి నారా లోకేష్ , పొన్నూరు నియోజకవర్గ అసెంబ్లీ టిడిపి అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర , గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి, ప్రత్తిపాడు నియోజకవర్గ అసెంబ్లీ టిడిపి అభ్యర్థి బూర్ల రామాంజనేయులు , తాడికొండ నియోజకవర్గ అసెంబ్లీ టిడిపి అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ , గుంటూరు తూర్పు నియోజకవర్గ అసెంబ్లీ టిడిపి అభ్యర్థి మహమ్మద్ నజీర్ అహ్మద్ తదితరులు బి ఫారం తీసుకున్నారు. నామినేషన్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని కార్యకర్తలను, ప్రజలను ఆయన కోరారు. సోమవారం ఉదయం 8 గం గంటలకు లకు , గుజ్జనగుండ్ల సెంటర్ నుండి టీడీపీ జనసేన బీజేపీ కార్యకర్తలతో కలిసివెళ్ళి కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేస్తారు. ఈ కార్యక్రమానికి అందరూ హాజరై. విలువైన మద్దతు తెలియజేస్తారని మనఃస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.

## విజ్ఞాన్ హైస్కూల్‌లో ఘనంగా పట్టభద్రుల దినోత్సవ వేడుకలు

గుంటూరు,మేజర్ న్యూస్ : గుంటూరు పట్టణం ఎల్ఐసీ కాలనీలోని విజ్ఞాన్ హైస్కూల్‌లో "కాన్వకేషన్" వేడుకలను శనివారం రాత్రి అత్యంత ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా నగరంలోని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జీ.ధనుంజయ రావు, సైకాలజిస్టు డాక్టర్ శ్రీ రమ్య హాజరయ్యారు. యూకేజీ నుంచి 5వ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ నిర్వహించి ప్రశంసా పత్రాలను విద్యార్థులకు గౌరవ అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ




సందర్భంగా డాక్టర్ జీ.ధనుంజయ రావు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు అన్ని వసతులను సమకూర్చడమే కాక వారు చదివేటప్పుడు ఏమి చదవుతున్నారు? టీవీ చూసేటప్పుడు వారు ఎటువంటి కార్యక్రమాలను చూస్తున్నారో ఒకవైపు గమనిస్తూ ఉండాలన్నారు. సైకాలజిస్టు డాక్టర్ శ్రీ రమ్య మాట్లాడుతూ సమాజానికి మంచి పౌరులను తయారు చేసి అందించే బాధ్యత ఉపాధ్యాయులపైన ఉందని, విద్యార్థుల ఉన్నతికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని వివరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టు కున్నాయి. కార్యక్రమంలో విజ్ఞాన్స్ జోనల్ ఇంచార్జ్ అనురాధ, ప్రిన్సిపల్ సీహెచ్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## టీడీపీకి బీసీ సంఘాల మద్దతు

### పెమ్మసాని ఆధ్వర్యంలో చంద్రబాబును కలిసిన బీసీ నాయకుడు కేశన శంకర్రావు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఎన్డీఏ కూటమికి బీసీ సంఘాల మద్దతు అందిస్తామని రాష్ట్ర బీసీ నాయకుడు కేశన శంకర్రావు చెప్పారు. టిడిపి జాతీయ పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు గారిని ఉండవల్లిలోని ఆయన నివాసంలో గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారి ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ నాయకుడు కేశన శంకర్రావు మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ బీసీ సంఘాల సమస్యలను పరిష్కరించాలని చంద్రబాబును కోరారు. టిడిపి అధికారంలోకి రాగానే బీసీలకు న్యాయం చేసేలా పనిచేస్తామని బాబు గారు సందర్భంగా మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలను ఏకం చేసి త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో విజయం చేకూరేలా పని చేస్తామని ఈ సందర్భంగా శంకర్రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రాష్ట్రంలోని పలువురు బీసీ సంఘం నాయకులు కూడా పాల్గొన్నారు.

## చంద్రబాబు చేతుల మీదుగా బీఫారం అందుకున్న జీవీ ఆంజనేయులు



వినుకొండ మేజర్ న్యూస్: తనపై అచంచల నమ్మకంతో వరసగా 4వ సారి వినుకొండ నుంచి పోటీచేసే అవకాశం ఇచ్చిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకి ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు ఆ పార్టీ సీనియర్ నాయకుడు జీవీ ఆంజనేయులు. క్లిష్టమైన పరిస్థితులు నెలకొన్నప్పటికీ తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయడం జీవితాంతం గుర్తుపెట్టుకుంటానన్నారు.ఆదివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో అభ్యర్థులకు బీ ఫారాలు అందజేసిన చంద్రబాబు రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కృషి చేయాలని వారందరిలో ప్రమాణం చేయించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగానే వినుకొండ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జీవీ ఆంజనేయులు కూడా చంద్రబాబు చేతుల మీదుగా బీ ఫారం అందుకున్నారు. 2009 నుంచి ఎమ్మెల్యేగా తానేం చేశానో, 2019 నుంచి బొల్లా ఏం చేయలేదో స్థానికులందరికీ తెలుసన్నారు జీవీ. ఈ తేడాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా జగన్ అరాచక పాలనపై నెలకొన్న ఏవగింపే ఈ ఎన్నికల్లో తమను విజయం వైపు నడిపించబోతున్నాయని స్పష్టం చేశారు. చంద్రబాబు నాయకత్వంలో త్వరలోనే నవశకంలోకి అడుగుపెట్టబోతున్నామని తెలిపారు.

# మాచర్ల నియోజకవర్గంలో నియంతృత్వ పాలన కొనసాగుతుంది: జంగా

**మాచర్ల మేజర్ న్యూస్:** మాచర్ల నియోజకవర్గంలో నియంతృత్వ పాలన కొనసాగుతున్నదని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు ఆదివారం ఆయన స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు లో ప్రజాస్వామ్య నియంతృత్వ పరిపాలన జరుగుతోందని, మాచర్ల నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో జరగాలని అన్నారు. మాచర్ల లో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి అరాచకాలను ప్రోత్సహిస్తున్నాడని అందువలనే గత రాత్రి కారంపూడి మండలం మిరియాల గ్రామంలో తాను చేసిన ప్రచారానికి విశేష స్పందన రావడంతో ఓర్వలేక ఆ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన బత్తుల శ్రీనివాస్ యాదవ్ గడ్డివామును తగులబెట్టడం దుర్మార్గం అన్నారు. గతంలో కూడా మిరియాలలో టీడీపీ అభ్యర్థి బ్రహ్మారెడ్డి ప్రచారం నిర్వహించిన ట్రాక్టర్ ను వైసీపీ నాయకులు తగులబెట్టారని గుర్తు చేశారు. మాచర్ల లో వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి ఆరాచకాలతో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని మాచర్ల లో జరిగే ఎన్నికలపై ఎలక్షన్ కమిషన్ ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. మీరు పార్టీ మారాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని విలేకరులు అడగగా సీఎం జగన్ ను కలవడానికి తాను సముద్రం నుండి అపాయింట్మెంట్ అడుగుతున్నా ఇవ్వడంలేదని అంతేకాక . ప్రోటోకాల్ పాటించడం లేదని



అన్నారు.తాను మనస్తాపానికి గురయ్యానని పేర్కొన్నారు.ఈ సమావేశంలో మున్నా రాంబాబు, నేరేళ్ల వీరస్వామి, రాజబోయిన మధు,గుండాల శ్రీనివాసరావు, సింగ్ నాగేశ్వరరావు, జల్లెల కొండలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే దాడులు

## తాడేపల్లిలో వెంకటరెడ్డిని పొట్టనబెట్టుకున్నారు

## మనతో మన రజినమ్మ కార్యక్రమంలో విడదల రజిని



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఎంతమందితో పొత్తులు పెట్టుకున్నా, అపజయం తథ్యమని తెలిసే టీడీపీ రాష్ట్ర వ్యాప్తంగా హింసాత్మక చర్యలకు పాల్పడుతోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ గుంటూరు వెస్ట్ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని మండిపడ్డారు. గుంటూరు నగరంలో ఆదివారం 28, 45 డివిజన్లలో మనతో మన రజినమ్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ ఐదేళ్లలో జగనన్న పాలనలో జరిగిన మంచిని ఆమె గుర్తుచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టీడీపీ అంతర్గత సర్వేలలోనే 147 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైఎస్సార్ సీపీకి స్పష్టమైన మెజార్టీ ఉందని తేలిందని, ఈ నిజాన్ని జీర్ణించుకోలేక చంద్రబాబు, లోకేష్‌లు తమ కార్యకర్తలను రెచ్చగొట్టి దాడులకు ఉసిగొల్పుతున్నారని దుయ్యబట్టారు. ఆ ఫలితంగానే ఇటీవల వరుసగా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై దాడికి కూడా ఈ కుట్రలో భాగమేనని పేర్కొన్నారు. టీడీపీ వారు ఎంత రెచ్చగొట్టినా జగనన్న సంయమనం పాటిస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో గెలవలేమని తెలిసే తెలుగుదేశంపార్టీ అలజడులు సృష్టించి వైఎస్సార్ సీపీపై బురద జల్లడానికి తండ్రీ కొడుకులిద్దరూ పథకం పన్నుతున్నారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో హింసాత్మక చర్యలకు తావు లేదని, ఎన్నికల కమిషన్ తక్షణం జోక్యం చేసుకుని చంద్రబాబు, లోకేష్‌లపై చర్యలు తీసుకోవాలని మంత్రి రజిని డిమాండ్ చేశారు.

**పశ్చిమలో వైసీపీ పాగా ఖాయం..** 45వ డివిజన్ లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దాలి గిరి మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని చెప్పారు. మంచి చేసిన ప్రభుత్వానికి ప్రజలు ఎప్పుడూ అండగా ఉంటారని తెలిపారు.

**నామినేషన్ రోజే తేలిపోయింది**

వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నాయకులు షేక్ సైదా, మాదా రాధా మాట్లాడుతూ గుంటూరు నగరంలో శనివారం విడదల రజిని నామినేషన్ కార్యక్రమం నభూతో నభవిష్యత్ అన్న రీతిలో సాగిందని, నామినేషన్ నాడే రజినమ్మ గెలుపు నిర్ధారణ అయిపోయిందని తెలిపారు. మండే ఎండలను సైతం లెక్కచేయకుండా వేలాదిమంది ప్రజలు మూడు గంటలకు పైగా నగర వీధుల్లో ర్యాలీలో పాల్గొనడం చూస్తేనే రజినమ్మ గెలుపు ఖాయమని తేటతెల్లమవుతోందన్నారు. రజినమ్మ నామినేషన్‌కు వచ్చిన జనాల్ని చూసి టీడీపీ వారి గుండెలు బేజారెత్తిపోయాయన్నారు. గుంటూరు వెస్ట్‌లో రజినమ్మ విజయం సాధించి చరిత్ర సృష్టిస్తుందన్నారు.

**ప్రజల నుంచి అపూర్వ స్పందన**

ఉదయం మంత్రి రజిని 28వ డివిజన్‌లోని నల్లకుంట, ఎన్జీఓ కాలనీ ప్రాంతాల్లో పర్యటించారు. కార్యక్రమంలో 28 వ డివిజన్ కార్పొరేటర్ పడాల సుబ్బారెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ కన్వీనర్లు దాసరి రమేష్, ఎం.రమణారెడ్డి, కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, జూనేశ్వరరావు, జానీ, రఫీ, రంగబాబు, అనిల్, ప్రభాకర్, సాంబశివరావు మహిళా నాయకులు రమాదేవి, రాధ, పార్వతి పాల్గొన్నారు. సాయంత్రం 45వ డివిజన్‌లో సంజయ్ గాంధీ నగర్, ఎన్టీ ఆర్ నగర్, చైతన్యపురి, పీరుతోట, గౌతమ్ నగర్, ఆంజనేయ పేట ప్రాంతాల్లో మంత్రి రజిని పర్యటించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ యక్కలూరి మారుతి, వైఎస్సార్ సీపీ నాయకులు యక్కలూరి కోటిలింగారెడ్డి, యక్కలూరి వెంకటరెడ్డి, ఒంటెద్దు ఓబుల్‌రెడ్డి, అంబటి శ్రీనివాసరెడ్డి, వేంపాటి లక్ష్మీనారాయణ, శివనాగు, శివకోటి, బడే భాస్కర్, వణుకూరు మణిదీప్, ఎల్లారెడ్డి, వణుకూరు బలరాం, శ్రీనివాసరెడ్డి, చావా భాస్కరరెడ్డి, సత్యకోటిరెడ్డి, కత్తి వెంకటరెడ్డి, జైపాల్, కుమార్‌బాబు పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజల నుంచి విశేష ఆదరణ లభించింది. మహిళలు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి రజినికి ఘనస్వాగతం పలికారు.

# గుంటూరు పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థిగా బోయపాటి వెంకటరమణ

పెదకాకాని మేజర్ న్యూస్: గుంటూరు పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా పెదకాకాని నియోజకవర్గ సాధన సమితి కన్వీనర్ బోయపాటి వెంకటరమణ నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా పెదకాకానిలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బోయపాటి వెంకటరమణ మాట్లాడుతూ పెదకాకాని గ్రామానికి చెందిన తాను గతంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా పనిచేసినట్లు రాష్ట్ర ఖాదీ బోర్డు డైరెక్టర్గా రాష్ట్ర వినియోగదారుల బోర్డు డైరెక్టర్గా పనిచేసినట్లు తెలిపారు ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి పెదకాకాని నియోజకవర్గ సాధన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని కమిటీకి కన్వీనర్ గా ఉంటూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు నియోజకవర్గ సాధన గురించి అందరికీ తెలియజేయాలని అన్ని రాజకీయ ప్రధాన పక్షాల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లాలని రాజకీయంగా సాంఘికంగా పెరకాకాని నియోజకవర్గ సాధన అవసరతను గురించి ప్రజలకు తెలియజేయాలని ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు రాబోయే రోజుల్లో జరిగే నియోజకవర్గాల పునర్విభజనలో కచ్చితంగా పెదకాకాని నియోజకవర్గ సాధన విషయం అందరి దృష్టిలో ఉండాలని సంకల్పంతో స్వతంత్ర అభ్యర్థిగా గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు నియోజకవర్గం సాధనకు మద్దతు పలికిన




ప్రధాన రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడి నియోజకవర్గ సాధనకు వారి యొక్క మద్దతు ఏ స్థాయిలో ఉంటుందో తెలుసుకొని వారి పట్ల సానుకూల నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు

# వాడవాడలా పిన్నెల్లి రమాదేవి ప్రచారం



**మాచర్ల మేజర్ న్యూస్:** మాచర్ల నియోజకవర్గ వైయస్సార్ సిపి అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి రమాదేవి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆమె మండుటెండను సైతం లెక్కచేయకుండా భర్త రామకృష్ణారెడ్డి గెలుపు కోసం వాడవాడలా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆమెను వైసీపీ కార్యకర్తలు మహిళలు సాదరంగా ఆహ్వానించి తమ ఓటుమీకేనంటూ ఆమెకు హామీ ఇస్తున్నారు.ఆదివారం మాచర్ల పట్టణంలోని 8,9,10 వార్డులో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె ఓటర్లతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వస్తే అందరికీ మేలు జరుగుతుందని కనుక ప్రతి ఒక్కరూ వైసీపీకి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆమె వెంట ప్రచారంలో కౌన్సిలర్ మంద సంతోషరావు కోనంకి రవి, బాలమ్మ ఆయా వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

# పట్టణ ప్రాంతాలలో దూసుకెళ్తున్న టిడిపి



**మాచర్ల మేజర్ న్యూస్:** 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ దూసుకెళ్తోంది. గ్రామీణ ప్రాంతాలలో పలు సామాజిక వర్గాలకు చెందిన వారు తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలుస్తున్నారు. అర్బన్ ప్రాంతాల్లో కూడా తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై గత పాలనలో రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు చేసిన కృషిని గుర్తుకు తెచ్చుకుని టిడిపిలో చేరేందుకు క్యూలు కడుతున్నారు. అందులో భాగంగానే 13వ వార్డుకు చెందిన 20 ఎస్సీ కుటుంబాల వారు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. తామంతా రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని బ్రహ్మారెడ్డికి తెలిపారు. వీరిని బ్రహ్మారెడ్డి తనయుడు జూలకంటి గౌతంరెడ్డి పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో చిన్న వెంకటరామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి వెంకటేశ్వర్లు శ్రీనివాసరావు ఆంజనేయులు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# అలరించిన భక్తి సంగీత విభావరి



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్:** స్థానిక కొరిటెపాడు కోదండరామాలయ ప్రాంగణంలో శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా ఆదివారం స్వరరాగ సుధ ఆధ్వర్యంలో జరిగిన భక్తి సంగీత విభావరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. గాయకులు కె.వి. సాయిబాబా శర్మ, ఆర్.పి.యల్. నరసింహారావు తమ గాత్రధారణలో పలు భక్తిగీతాలను శ్రావంగా ఆలపించారు. కీబోర్డుపై రామకృష్ణ, తబలపై షణ్ముఖశర్మ వాయిద్య సహకారం అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు కళాకారులను ఘనంగా సత్కరించారు.

# సమర్థుడైన పాలకుడు ఉంటేనే సుపరిపాలన..



**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్** సమర్థుడైన పాలకుడు ఉంటేనే ప్రజలకు సుపరిపాలన అందుతుంది, గత అయిదేళ్లుగా రాష్ట్రంలో పాలన సాగిస్తున్న వారు మూడుముక్కలాటతో ప్రజల బతుకులను ఛిద్రం చేశారని శ్రీమతి నారా బ్రాహ్మణి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి రూరల్ బేతపూడి మల్లెతోటల్లో పనిచేస్తున్న మహిళా కూలీలను కలిసిన బ్రాహ్మణి... వారి సాధకబాధకాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణి మాట్లాడుతూ... ఒకప్పుడు రాళ్లురప్పలతో నిండిన హైదరాబాద్ ను హైటెక్ సిటీ నిర్మాణం ద్వారా విశ్వనగరంగా మార్చిన దార్శనికుడు చంద్రబాబునాయుడు. ఎల్లప్పుడూ ప్రజాక్షేమాన్ని కాంక్షించే చంద్రబాబుపై

- మూడుముక్కలాటతో ప్రజల బతుకులు ఛిద్రం..!!
- కక్షపూరిత రాజకీయాలకు ప్రజలే బుద్ధిచెబుతారు
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో నారా బ్రాహ్మణి

తప్పుడు కేసులుపెట్టి 53రోజులపాటు అక్రమంగా జైలులో నిర్భందించారు, కక్షపూరిత రాజకీయాలకు రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు పెరిగిపోయాయి, భద్రతలేక భయంతో బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. నాసిరకం మద్యం కారణంగా నిరుపేద కుటుంబాలు నాశనమవుతున్నాయి. ఒకప్పుడు అన్నపూర్ణగా ఉన్న రాష్ట్రాన్ని డ్రగ్స్, గంజాయి క్యాపిటల్ గా మార్చేశారు. చంద్రబాబు సిఎం అయ్యాక మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతారు. భారీగా పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటిపన్నులు, కరెంటుబిల్లులతో ప్రజలపై భారంమోపారు. అమరావతి విధ్వంసంతో ఇక్కడి ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయి. పేద, మధ్య తరగతి ప్రజల ఆదాయాలు పడిపోయాయి. రాబోయే ఎన్నికల్లో అందరి ఆశీస్సులతో చంద్రబాబు సిఎం అయ్యాక రాజధాని నిర్మాణం చేపట్టి అమరావతి ప్రాంతానికి గతవైభవం తెస్తారు. రాష్ట్రానికి పరిశ్రమలు రప్పించి యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తారు. రాష్ట్రప్రజలు రెండునెలలు ఓపికపడితే ప్రజాప్రభుత్వం అధికారంలోకి వస్తుంది, అన్నివర్గాల ప్రజల కష్టాలు తీరుతాయి. మంగళగిరి నియోజకవర్గంలో ఇబ్బందుల్లో ఉన్న చేనేతలను ఆదుకునేందుకు నారా లోకేష్ టాటా తనేరియాతో ఒప్పందం చేసుకుని వీవర్స్ శాలను ఏర్పాటుచేశారు. అధునాతన మగ్గాలు, డిజైన్లతోపాటు మార్కెటింగ్ సౌకర్యం కల్పించి చేనేతల ఆదాయం పెంచేందుకు కృషిచేస్తున్నారు. నారా లోకేష్ చేస్తున్న మంచి పనుల్లో ఇదో చిన్న కార్యక్రమం మాత్రమే. లోకేష్ విజన్ అమలైతే మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం దేశంలోనే నెం.1గా తయారవుతుందని నారా బ్రాహ్మణి చెప్పారు. నారా బ్రాహ్మణి తో పాటు టిడిపి మహిళా నాయకురాలు ఆకుల జయ సత్య ఇంకా పలువురు మహిళా నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ దుడ్డు రాధిక కు భక్తజ్ఞానానందతీర్థ అవార్డు



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక లక్ష్మీపురం శ్రీ త్యాగరాజ కళావేదికపై గాయత్రీ మహిళా సంగీత సన్మండలి ఆధ్వర్యంలో శ్రీ భక్తజ్ఞానానందతీర్థ జయంతి మహోత్సవం సందర్భంగా ఆదివారం ప్రముఖ సంగీత విద్వాంసురాలు డాక్టరు దుడ్డు రాధికకు శ్రీ భక్తజ్ఞానానందతీర్థ అవార్డు మెమోరియల్ అవార్డుతో సత్కారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పి. విజయ అధ్యక్షత వహించారు. సభలో రాష్ట్ర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమి డైరెక్టర్ యం. విజయలక్ష్మి, డాక్టర్ టి. చంద్రశేఖరరెడ్డి, ఓగిరాల రామకృష్ణ, సంస్థ ప్రధాన కార్యదర్శి యం.వై. శేషురాణి తదితరులు పాల్గొని డాక్టర్ రాధికను అవార్డుతో ఘనంగా సత్కరించారు. సభానంతరం డాక్టర్ రాధిక తమ గాత్రధారణలో పలువురు వాగ్గేయకారుల కీర్తనలను శ్రావ్యంగా ఆలపించారు. వయెలిన్ పై బి.వి. దుర్గా భవాని, మృదంగంపై యన్.యస్. కళ్యాణ్‌రామ్, ఘటంపై యం. హరిబాబు వాయిద్య సహకారం అందించారు.

## రేపు ఉచిత పుస్తక పంపిణీ

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ధార్మిక ప్రాంగణంలో అన్నమయ్య ఆధ్యాత్మిక గ్రంథాలయం వారిచే ప్రపంచ పుస్తకదినోత్సవం సందర్భంగా మంగళవారం ఉచిత పుస్తక పంపిణీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు లంకా సూర్యనారాయణ తెలిపారు. ఈ ఉచిత పుస్తక పంపిణీ కార్యక్రమం ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఆధ్యాత్మిక, భక్తి, కథలు, నాటికలు, ఇతిహాసాలు తదితర వివిధ రకాల పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

# నవ్వుల్లో ముంచెత్తిన హాస్యవల్లరి

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదిక పై గుంటూరు హ్యూమర్ క్లబ్ 11వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ప్రదర్శించిన 113వ హాస్యవల్లరిలోని లఘు నాటికలు ప్రేక్షకులు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జరిగిన సభకు సంస్థ అధ్యక్షులు ప్రొఫెసర్ జంపని కిషోర్ బాబు అధ్యక్షత వహించారు. సభలో సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి షేక్ లాల్ వజీర్, డాక్టర్ యస్. హరిప్రసాద్, డాక్టర్ మొవ్వా మలతీదేవి, ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, అత్తలూరి నాగజ్యోతి పాల్గొన్ని హ్యూమర్ క్లబ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు. సభానంతరం డాక్టర్ యస్. హరిప్రసాద్ బృందం ప్రదర్శించిన పలు లఘు హాస్యనాటికలు, గుంటూరు హ్యూమర్ క్లబ్ వారు ప్రదర్శించిన పుట్టుక్కు జరజర డుబుక్కుమే హాస్యనాటిక ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇందులో రమేష్, నాగజ్యోతి, ప్రొఫెసర్ జె. కిశోర్ బాబు, ఏ. రాజశేఖర్, డాక్టర్. కె. కళాధర్, పి. మంగయ్య లు నటించారు.



## వైకాపాకు చెందిన సుమారు 100 కుటుంబాలు టిడిపిలో చేరిక.




**పొన్నూరు మేజర్ న్యూస్** వైకాపాకు చెందిన సుమారు 100 కుటుంబాలు ఆదివారం టిడిపిలో చేరారు. వారిని పార్టీ కండువాలు కప్పిఘనంగా పార్టీలోకి ఆహ్వానించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు సంఘం డెయిరీ చైర్మన్ శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ .పొన్నూరు పట్టణంలోని పలు వార్డులకు చెందిన సీనియర్ న్యాయవాది మక్బూల్ బేగ్, అక్బాల్ బేగ్, అబ్దుల్లా బేగ్, మహిళ న్యాయవాది సోనీ అహ్మద్, సిద్ధ పావని న్యాయవాది, తాజ్ మహమూద్ బేగ్, తాజ్ మన్సూర్ బేగ్, షేక్ హమీద్, షేక్ సైపుల్ల, వంశీ దీపక్, అబ్దుల్ వహీద్ (రైల్వే), వాహిద్, ముజీర్, బ్రహ్మారెడ్డి, కుమారి, తేజ, మస్తాన్వలి, భవాని ప్రసాద్, హనుమంతరావు, మతిన్, ముస్తాక్, షేక్ సుబాని కుటుంబాలు తెలుగుదేశంపార్టీ రాష్ట్ర నాయకులు సంఘం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగాఎస్సీ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గెలుపుకు శక్తి వంచన లేకుండా పనిచేసి భారీ మెజార్టీతో గెలిచే విధంగా తమ వంతు సహకారాన్ని అందిస్తామని తెలియజేశారు.

## ఈనెల 26 లోపు ఎన్నికల విధులు నిర్వహించేవారు ఫామ్ 12 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి: ఆర్ఓ శ్యాంప్రసాద్

**మాచర్ల మేజర్ న్యూస్:** ఈ నెల 26 వ తేది లోపు పోలింగ్ రోజున అనగా తేది 13.05.2024 న ఎన్నికల విధులు నిర్వహించే వారందరూ ఫామ్ -12 నందు ఓటు హక్కు నమోదు చేసుకుని సంబంధిత అధికారికి ధరఖాస్తు చేస్తూ విధులు నిర్వహించే రిటర్నింగ్ అధికారి వారికి అందజేయాలని జాయింట్ కలెక్టర్, ఆర్ఓ శ్యాంప్రసాద్ తెలిపారు. 101 - మాచర్ల అసెంబ్లీ నియోజక వర్గం కి సంభందించి జిల్లా పరిషత్ బాలకోన్నత పాఠశాల మాచర్ల నందు మే నెల 5,6,7 తేదిలలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే వారందరికీ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుంది. మే 5 వ తేదిన పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించే ప్రిసైడింగ్ ఆఫీసర్, అసిస్టంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్,ఓపిఓ లు ఫెసిలిటేషన్ కేంద్రం నందు వారి యొక్క సంబంధిత ఆధారాలు సమర్పించి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకో వచ్చుకోవచ్చున్నారు. మే 6 వ తేదిన పోలీసు సిబ్బంది, మే 7వ తేదిన బూత్ లెవెల్ ఆఫీసర్స్,వీడియో గ్రాఫర్స్, డ్రైవర్స్, పోలింగ్ రోజున విధులు నిర్వహించే ఇతర ప్రైవేటు సిబ్బంది,33 రకాల ఎమర్జెన్సీ సేవలు అందించే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవచ్చున్నారు. పోలింగ్ రోజు విధులు నిర్వహించే ఇతర జిల్లాల అధికారులకి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ మార్పిడి కొరకు ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్, వెలగపూడి నందు సార్ల కేంద్రీకృత మార్పిడి కొరకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఎలక్షన్ కమిషన్ వారు తెలియజేసినట్లు చెప్పారు.

101- మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గం కి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్ గా వెల్దుర్తి తహసీల్దార్ చంద్ర శేఖర్ ని నియమించడం జరిగింది.అలాగే పోస్టల్ బ్యాలెట్ కి సంబంధించి ఏమైనా సందేహాల నివృత్తి కొరకు మరియు ఫామ్ -12 స్వీకరణ కోరకు తహసీల్దార్ కార్యాలయం, మాచర్ల నందు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వివరాలకొరకు 9177108737 నెంబర్ ను సంప్రదించవచ్చున్నారు.

## అణగారిన వర్గాల ఆపద్బంధువు జగనన్న

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** అణగారిన వర్గాల ఆపద్బంధువు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ గుంటూరు వెస్ట్ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. గుంటూరు చంద్రమౌళి నగర్ లోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం 44వ డివిజన్ నుంచి తెలుగుదేశంపార్టీకి చెందిన సుమారు 40 మంది ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారు వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి రజిని వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సమాజంలో తరతరాలుగా నెలకొన్న అసమానతలను తొలగించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు 50 శాతం ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారని, రాజకీయంగా అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, ఉన్నత పదవులు కల్పిస్తున్నారని వివరించారు. అందుకే అణగారిన వర్గాలవారంతా జగనన్న వెనుకే ఉంటున్నారని తెలిపారు. రాజధానిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తే సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని చంద్రబాబు కోర్టుకు వెళ్లి ఆపించేశారని, తమ పక్కన చిన్నకులాల వాళ్లు ఉండటాన్ని సహించలేని పెత్తందారీ మనస్తత్వం వారిదన్నారు. వచ్చే నెలలో జరగనున్న ఎన్నికలు పేదలకు, పెత్తందారులకు మధ్య జరిగే యుద్ధం అని, ఈ యుద్ధంలో పేదలంతా జగనన్నకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో 44వ డివిజన్ నాయకులు వంగల వలివీరారెడ్డి ఆధ్వర్యంలో ఆ డివిజన్‌కు చెందిన ఎస్సీ నాయకులు సాగర్, కిరణ్, శ్యామ్ నాయకత్వంలో 35 మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

**కాంగ్రెస్, జనసేనల నుంచి..** కాంగ్రెస్‌పార్టీ , జనసేనల నుంచి 20 మంది నాయకులు స్వచ్ఛందంగా వచ్చి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వీరంతా ఆదివారం విడదల రజిని నివాసానికి చేరుకుని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్‌పార్టీ గుంటూరు నగర ఉపాధ్యక్షుడు కాటమాను బాబూరావు, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ నగర చైర్మన్ ఎం.శివశంకర్, మైనారిటీ సెల్ నగర చైచైర్మన్ ఎస్‌కే. జుబేర్, జిల్లా కిసాన్ అధ్యక్షుడు డి.శ్రీనివాసరావు, 31,34,35,36 డివిజన్ల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పాకనాటి వెంకటరావు, ఎస్.కే వినయ్‌తుల్లా, డి.పద్మావతి, ఎస్. కే. బాజిబాషా తదితరులు పలువురు కార్యకర్తలతో కలిసి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. జనసేన 32వ డివిజన్ ఉపాధ్యక్షుడు అరవింద్ జైన్‌తోపాటు పలువురు ఆ పార్టీ కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో పలు డివిజన్ల కార్పొరేటర్లు, అధ్యక్షులు, పలు డివజిన్ల పార్టీ ఇన్‌చార్జిలు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసరపల్లి గ్రామంలో వైసీపీకి షాక్



**గన్నవరం, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్:** విజయవాడ ఆర్ టీ సీ కాలనిలో గల యార్లగడ్డ ఐకాన్ బిల్డింగ్ ఆఫీస్ నందు టీడీపీ లో చేరిన వైసార్సీపీ నాయకులు, కార్యకర్తలు. గన్నవరం నియోజకవర్గంలో వైసీపీకి షాక్ తగిలింది. గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని చెంచుల కాలనీకి చెందిన వైసీపీ నాయకులు ఆవల రాంబాబు, ఆవల ప్రసాద్, గడ్డం శివయ్య, గడ్డం అంకమ్మ, గడ్డం ఆంజనేయులు, గడ్డం మహాలక్ష్మునుడు, గడ్డం సుబ్బారావు, గడ్డం శ్రీను, నల్లబోతుల రామకృష్ణ, నల్లబోతుల అంకమ్మ, నల్లబోతుల కొండ, గడ్డం రమేష్, ఎస్కే ఫరీద్, ఆవల దుర్గయ్య, ఆవల కోటయ్య, ఆవల చిన్న కోటయ్య, గడ్డం సాయి, ఆవల కృష్ణ ఆదివారం టీడీపీలో చేరారు. కాగా గన్నవరం నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు వారికి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## తెనాలి నియోజకవర్గ పరిధిలో రూ.4.60 లక్షలు సీజ్

**గుంటూరు, మేజర్ న్యూస్:** జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆదివారం ఫ్లైయింగ్ స్క్వాడ్ లు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబంధించి నిర్వహించిన తనిఖీలలో తెనాలి నియోజకవర్గ పరిధిలో రూ.4,60,880/- ల విలువ గల 6584 గ్రాముల వెండి సీజ్ చేయడం జరిగింది. జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో జరిగిన తనిఖీలలో ఏప్రిల్ 21 వ తేది సాయంత్రం 6 గంటల వరకు రూ.2,31,26,840/- ల విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులను సీజ్ చేశారు.

## అంబటి బ్రహ్మణయ్యకు నివాళులు అర్పించిన మండలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్:** మాజీ పార్లమెంటు సభ్యులు, మాజీ శాసనసభ్యులు అంబటి బ్రాహ్మణయ్య కు మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆదివారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ స్థాయి నుండి పార్లమెంట్ సభ్యుని వరకు ఎదిగి, పూర్తిగా నిరడంబర జీవితం గడిపిన వ్యక్తి బ్రాహ్మణయ్య అని ఆయన గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, టీడీపీ అవనిగడ్డ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, దేవనబోయిన వెంకటేశ్వరరావు, మైనారిటీ సెల్ రాష్ట్ర అద్యక్షులు షేక్ బాబావలి, బండే రాఘవ, కొల్లూరి వాసు, కంచర్ల ఆనంద్ తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు

## ప్రజాసంఘాల మద్దతు కోరుతున్న బిఎస్పీ అభ్యర్థి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** బహుజనుల రాజ్యాధికారం కోసం కలిసి పనిచేయాలని. బిఎస్పీ పార్టీ అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థి గుంటూరు నాగేశ్వరరావు కోరారు స్థానిక మాల మహానాడు కార్యాలయంలో ఆదివారం మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దోవా గోవర్ధన్ తో సమావేశమైన ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత పీడిత వర్గాల ఆరాధ్య దైవం అంబేడ్కర్ మహనీయుడి అడుగు జాడల్లో ప్రజలకోసం పనిచేసే ఏకైక పార్టీ బిఎస్పీ పార్టీనే అని బహుజనుల కోసం నిరంతరం పనిచేసే ఉద్యమకారులు బిఎస్పీ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. దావ గోవర్ధన్ మాట్లాడుతూకార్యకర్తలతో సమావేశం నిర్వహించి తమ కార్యచరణ ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వంగలపాటి వెంకటేశ్వరరావు, గుంటూరు కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.

## మండలిని గెలిపించండి-తెలుగు భాషా ఉద్యమ సమాఖ్య అధ్యక్షులు సామల లక్ష్మణబాబు



**అవనిగడ్డ మేజర్ న్యూస్** మండలి బుద్ధప్రసాద్ ని గెలిపించి ఉత్తమ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని తెలుగు భాషా ఉద్యమ సమాఖ్య అధ్యక్షులు సామల లక్ష్మణబాబు కోరారు. ఆదివారం లక్ష్మణబాబు అవనిగడ్డలో జనసేన అభ్యర్థి, తెలుగు భాషా పరిరక్షకులు మండలి బుద్ధప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విలేకరులతో ఏర్పాటుచేసిన సమావేశంలో పలు విషయాల గురించి మాట్లాడారు. 2003 వ సంవత్సరంలో తెలుగు భాషా ఉద్యమ సమాఖ్య ను ప్రారంభించడం జరిగిందని, 20 ఏళ్లుగా మండలి బుద్ధప్రసాద్ తో కలిసి తెలుగు బాష కోసం పోరాటం చేస్తున్నామని అన్నారు. తెలుగు భాషలోనే పరిపాలన జరగాలని, మాతృ భాషలోనే బోధన జరగాలి అనేది దీని ప్రధాన ఉద్దేశం అని అన్నారు. అప్పట్లో ఇదే విషయంపై తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తో చర్చించగా ఆయన స్పందించి " తెలుగు ప్రాధికార సంస్థ" ను ఏర్పాటు చేయించారని, తెలుగులో పరిపాలన జరగాలని జి.ఓ ని తెచ్చారని అన్నారు. కానీ, వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాతృభాషను తుంగలో తొక్కారని అన్నారు. బోధన విషయంలో అభిప్రాయ బేధాలు ఉన్నప్పటికీ, మాతృభాషను విభేదించడం మంచిది కాదని అన్నారు. రానున్న ఎన్నికలలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూటమి ప్రభుత్వం మాతృభాష గురించి పునరాలోచించాలని అన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సైతం తెలుగు భాష గురించి, తెలుగు జాతి కోసం పోరాటం చేసే వ్యక్తి అని, "మన నది-మన నుడి" అనే పేరుతో అనేక కార్యక్రమాలు చేపట్టిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 20 కోట్ల మంది తెలుగు ప్రజలు ఉన్నారని, అటువంటి తెలుగు ప్రజల కోసం తెలుగు భాషను ప్రపంచ భాషగా గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. తెలుగు భాషా పరిరక్షణకు నాడు మండలి వెంకట కృష్ణారావు, నేడు మండలి బుద్ధప్రసాద్ విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. అటువంటి బుద్ధప్రసాద్ నేడు ఎన్డీయే కూటమి ద్వారా అవనిగడ్డ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేయుచున్నారని, బుద్ధప్రసాద్ గెలుపు తెలుగు భాష వికాసానికి మలుపు అని తెలిపారు. ఆయనతో పాటుగా సామల లక్ష్మణ బాబు, సామల శివరామ కృష్ణ, యర్రంశెట్టి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిర్విరామంగా కృషి చేస్తాం

- **వైసీపీ పాలనలో సంక్షోభంలో పడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమం**
- **ఎస్సీ, ఎస్టీ, బీసీల ఆర్థిక, సామాజికాభివృద్ధి కోసమే సూపర్ సిక్స్, బీసీ డిక్లరేషన్ పథకాలు**
- **గన్నవరం నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు**



**హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గడపగడపకు ప్రజాగళం పేరుతో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు, ఆదివారం సాయంత్రం బాపులపాడు మండలం, బాపులపాడు టౌన్ లోని ఇందిరానగర్ లో విస్తృతంగా పర్యటించారు. ముందుగా యార్లగడ్డ వెంకట్రావు స్థానిక నాయకులతో కలసి హనుమాన్ జంక్షన్ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ఇందిరానగర్ లోని సియస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఇందిరానగర్ లోని గడపగడపకు వెళ్లి ప్రజల కష్టాలను తెలుసుకుంటూ రాబోయే ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు అందిచనున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో చంద్రన్న ప్రభుత్వం తెచ్చిన 27 దళిత సంక్షేమ పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని, రూ. 33 వేల కోట్లు ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ నిధులు, రూ. 75 వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధుల్ని దారి మళ్లించి ఆయా వర్గాలను మోసకారి సంక్షేమంతో మభ్యపెడుతున్నారని విమర్శించారు. ఎన్డీయే కూటమి భాగస్వామ్యం ఇటీవల ప్రకటించిన సూపర్ సిక్స్, బీసీ డిక్లరేషన్ పథకాలు బడుగు, బలహీన వర్గాల ప్రజల జీవిత ప్రమాణాలను పెంచే విధంగా రూపకల్పన చేశారని, అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఉద్యోగ అవకాశాలు మెరుగు పరుస్తామని, అలాగే పబ్లిక్, ప్రైవేట్, స్వయం ఉపాది రంగాల్లో రాబోయే ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే దృఢమైన సంకల్పంతో మేనిఫెస్టోలో సైతం హామీ ఇచ్చామని తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలో పడిపోయిన భూముల విలువలు పేరగాలన్నా, పోలవరం పూర్తికావాలన్నా చంద్రబాబు తోనే సాధ్యమని అన్నారు. గన్నవరం నియోజకవర్గంలోని వైసీపీ నాయకుడు చెత్త మాటలతో చంద్రబాబునాయుడు కన్నీటికి కారణమయ్యారని తనను అత్యధిక మెజారిటీతో గెలిపించటం ద్వారా వారికి బుద్ది చెప్పాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు. అధికారంలోకి వచ్చాక గన్నవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పేదలను గుర్తించి 15 వేల ఇళ్ల స్థలాలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా ఆరు సూత్రాలతో సూపర్ సిక్స్ రూపొందించామని ప్రజలు గెలిపించి అవకాశం ఇస్తే ఈ ఆరు హామీలను తప్పకుండా నెరవేరుస్తానని తెలిపారు. మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి చేసి 20వేల ఉద్యోగ, ఉపాది అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో మొదటి ఓటు గాజుగ్లాసు గుర్తుకు వేసి మచిలీపట్నం పార్లమెంటు ఎన్డీయే కూటమి అభ్యర్థి వల్లభనేని బాలశౌరిని, రెండవ ఓటు సైకిల్ గుర్తుకు వేసి గన్నవరం నియోజకవర్గ అభ్యర్థి అయిన తనను అతిపెద్ద మెజారిటీతో గెలిపించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జన సేన నాయకులు చలమలశెట్టి రమేష్ బాబు మాట్లాడుతూ ఎవరెన్ని కుతంత్రాలు పన్నినా గెలుపు కూటమిదేనని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దయాల రాజేశ్వరరావు, అట్లూరి శ్రీనివాసరావు, చిరుమామిళ్ల సూర్యం, మూల్పూరి సాయి కళ్యాణి, గుండపనేని ఉమా వరప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు, ఆళ్ళ వెంకట గోపాలకృష్ణ, వేగిరెడ్డి పాపారావు, పుట్టా సురేష్, మేడేపల్లి.రమ, వడ్డిల్లి లక్ష్మీ, వల్లభనేని నాగమణి, బేతాళ ప్రమీలారాణి, వడ్డీ నాగేశ్వరరావు, షేక్ అహ్మద్, శ్రీపతి శిరీష, చలసాని శ్రీనివాసరావు, చింతల అప్పారావు, మజ్జిగ నాగరాజు, కలపాల కుమార్, గార్లపాటి రాజేశ్వరరావు, వరిగంజి కిషోర్, దాసరి బెనర్జీ, వీరమాచనేని సత్యప్రసాద్, షేక్ సత్తర్, చీలి ఆనంద్, పరసా కృష్ణప్రసాద్, ముత్యాల సువర్ణ రాజు, యర్రంశెట్టి సతీష్, నోముల శ్రీరాములు, కర్రా ప్రసాద్ పాల్, తాడిశెట్టి శ్రీను, కడవకొల్లు రాజేష్, కడవకొల్లు నాగరాజు, చెడుగొండి శివ శంకర్, బేతా శేషు, రావులపాటి భాను, తుమ్మల బ్రహ్మాజీ, మొవ్వ వేణుగోపాల్, కొండేటి నాగరాజు, కాటూరు విజయ్ భాస్కర్, తూమాటి సాంబశివరావు, చంద్రమౌళి, లావేటి వెంకటేశ్వరరావు, యజ్జువరపు శ్రీనివాసరావు, కాంద్రు అజయ్, భార్గవ్, సూర్యవతి, లక్ష్మీ ప్రసన్న, అర్జున్, శివలీల, మన్నన, సృజనీ, జయరాణి బి.జె.పి నాయకులు తోట మురళీదర్, ఫణి కుమార్, సింగవరపు భాస్కర్ గణేష్, పల్నాటి విద్యాసాగర్ మరియు టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూపెనుగుంట్లలో తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రధాన నాయకులు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** నకరికల్లు మండలం, రూపెనుగుంట్ల గ్రామంలో ఉమ్మడి కూటమి నర్సరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు గారు, సత్తెనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ గారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామంలో అన్ని వర్గాలను ఏకం చేస్తూ, తెలుగుదేశం పార్టీ చేసే మంచిని వివరిస్తూ క్యాంపెయిన్ చేశారు. ఈరోజు గ్రామంలో ప్రధాన వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. గ్రామంలో తొండపి వెంకట్రావు, సూదురుగుంట్ల బ్రహ్మానందం, కంచేటి సుబ్బారావు మరో 23 కుటుంబాల వారు వైఎస్ఆర్సిపిని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారికి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఈరోజు ప్రధాన నాయకులు రావడం తెదేపా గెలుపునకు శుభ సూచికమన్నారు. ఎంపీగా గడిచిన ఐదేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సాధించానని.. కొండమోడు - పేరేచర్ల రహదాన్ని జాతీయ రహదారిగా అభివృద్ధి చేయబోతున్నట్లు చెప్పారు. నకరికల్లులో పల్నాడు రైతాంగానికి వీలుగా ఇండో ఇజ్రాయేల్ ప్రాజెక్టును తీసుకొచ్చినట్లు చెప్పారు. వచ్చే ఐదేళ్లలో రైతులకు మేలు కలిగేలా గోదావరి జలాలను సాగర్ కుడి కాలవకు తెచ్చే ప్రాజెక్టును పూర్తి చేస్తామని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు దక్కేలా చూస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో మహిళలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేస్తామని మే 13న సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.


గురజాల నియోజకవర్గ తెలుగుదేశం,
జనసేన, బిజెపి కూటమి అసెంబ్లీ అభ్యర్థిగా
యరపతినేని గారి నామినేషన్ మహోత్సవ ఆహ్వానము
2024,ఏప్రియల్ 22 వ తేదీ, ఉ॥ గం.10.00 లకు,
గురజాల ఆర్డీవో ఆఫీస్ నందు.,
సైకిల్ గుర్తుకే మన ఓటు
ఎన్నికల తేది :
13-05-2024
7వ సారి గురజాల నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న
అభివృద్ధి ప్రధాత బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీ యరపతినేని శ్రీనివాసరావు గారి
నామినేషన్ మహోత్సవ కార్యక్రమానికి తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు,
అభిమానులు, ప్రజానీకం భారీగా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా కోరుకుంటూ...
- గురజాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ